RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
సెప్టెంబర్ : 18 బుధవారం సంపుటి : 28 సంచిక : 223



## తర్లుపాడు లో స్వచ్ఛతహి కార్యక్రమం

2లో

# మంచి పరిసరాల తో.... మెరుగైన ఆరోగ్యం



**- స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం లో పాల్గొన్న సబ్ కలెక్టర్..కూటమి నాయకులు**

అగ్ని న్యూస్,మార్కాపురం(సెప్టెంబర్ 17) : మంచి పరిసరాలతో మెరుగైన ఆరోగ్యం సాధ్యం అవుతుంది అని సబ్ కలెక్టర్ త్రివినాగ్ అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణం లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన కూటమి నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పాత బస్టాండ్ సెంటర్లో రోడ్డు ఊడిచి శుభ్రత పాటించడం ద్వారా జరిగే మంచి గురించి వివరించారు.కార్యక్రమంలో కమిషనర్ కిరణ్, తెదేపా నేతలు కందుల రామిరెడ్డి, వక్కలగడ్డ మల్లిఖార్జున్, షేక్ మౌలాలి, తాళ్లపల్లి సత్యనారాయణ, బిజెపి నాయకులు పీవీ కృష్ణారావు, జనసేన నాయకులు సురేష్, వీరయ్య,సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య



అగ్ని న్యూస్,ఒంగోలు(సెప్టెంబర్ 17) : నగర పరిధిలోని ఒక ప్రైవేటు జూనియర్ కాలేజీలో ఇంటర్ విద్యార్థిని మంగళవారం ఆత్మహత్య కు పాల్పడింది. ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న వడ్డిముక్కల భావన ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. దీంతో ఆ విద్యార్థిని తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. పోలీసులు ఘటనా స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పిఎం మోడీ జన్మదినం సందర్భంగా ఉచిత దంత వైద్య శిబిరం



అగ్ని న్యూస్, మార్కాపురం (సెప్టెంబర్ 17): ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా మార్కాపురంలో మూడు రోజులపాటు ఉచిత దంతవైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ వైద్య శిబిరాన్ని బీజేపీ మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు ప్రారంభించారు. వైద్య శిబిరం లో ప్రముఖ దంత వైద్యులు కిరణ్, వైద్య సేవలు అందించారు. వైద్య పరీక్షలు నిర్వహించిన

2లో

# పేదవారి సొంతింటి కల నిజం చేయటమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం



**- ప్రధాన మంత్రి అవాస్ యోజన గృహాలను ప్రారంభించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల**

అగ్ని న్యూస్, గిద్దలూరు (సెప్టెంబర్ 17) : పేదవారి సొంతింటి కలను నిజం చేయటమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు.గిద్దలూరు మండలం,ఉయ్యాలవాడ పంచాయతీలోని, సింగంపల్లె గ్రామంలో లబ్ధిదారుల యొక్క ప్రధానమంత్రి ఆవాస్ యోజన పక్కా గృహాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారికీ గ్రామ నాయకులు మేళాతాళాలతో పూలమాల, శాలువాలు వేసి ఘణ స్వాగతం పలికారు. గ్రామంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి కొబ్బరికాయకొట్టి నూతనంగా నిర్మించిన గృహాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఎమ్మెల్యే మాట్లాడి రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికి నివాస గృహం ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని,నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ ఒక్కరికి పక్కా గృహాలను అందచేస్తామన్నారు. ఈ సందర్భంగా గృహ యజమానులకు ప్రభుత్వ ధ్రువ పత్రాలను అందచేశారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన ప్రధానమంత్రి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, రాష్ట్ర బీసీ నాయకులు బైలడుగు బాలయ్య, స్థానిక సర్పంచ్ జంపారపు భాస్కర్, మాజీ సర్పంచ్ గోపాల కృష్ణ, చిన్న నాగిరెడ్డి, కాయల సుబ్బారావు, దాసరి విజయరాజు, చంద్రశేఖర్, కొమ్మునూరి పాపయ్య, రమేష్,

2లో

# తర్లుపాడు లో స్వచ్ఛతహి కార్యక్రమం

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,తర్లుపాడు (సెప్టెంబర్ 17): మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామంలో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో ఎంపీడీఓ నరసింహులు అధ్యక్షతన మంగళవారం స్వచ్ఛతహి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి స్వచ్ఛతహి నినాదాలు చేశారు. ఏపీయం పిచ్చయ్య మాట్లాడుతూ గ్రామంలో పరిసరాలను శుభ్రం చేసుకోవాలని, బహిర్భుమికి పోకుండా ఇంటిలోనే మరుగుదొడ్డిని ఉపయోగించాలని, ప్రతి గ్రామాన్ని స్వచ్ఛంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, సర్పంచ్ వరాలు, ప్రధానోపాధ్యాయులు సుధాకర్,ఈపిఓఆర్డీ బాలకృష్ణ, పంచాయితీ కార్యదర్శి అచ్యుతరావు, డిజిటల్ అసిస్టెంట్ రమణారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ రెడ్డి,ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పేదవారి సొంతింటి కల నిజం చేయటమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

మునిస్వామి రెడ్డి, అల్లూరిస్వామి, రవి, కాంత్, వెంకీ, శేషయ్య, రంగనాయకులు, సర్పంచులు, మాజీ సర్పంచులు టీడీపీ ముఖ్య నాయకులు, హౌసింగ్ అధికారులు మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పిఎం మోడీ జన్మదినం సందర్భంగా ఉచిత దంత వైద్య శిబిరం

మొదటి పేజీ తరువాయి

అనంతరం ఉచితంగా పేస్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ భారతదేశాన్ని విశ్వ గురువుగా నిలపాలన్న సంకల్పంతో 130 కోట్ల భారతీయుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పేదరికం, ఆకలి చావులు, ఉగ్రవాదం, అవినీతి లేని నవభారత నిర్మాణంకోసం దీక్ష చేపట్టి అహర్నిశలు ప్రజల కోసం కృషి చేస్తున్న భారత ప్రధానమంత్రి మోదీ పుట్టినరోజు సందర్భంగా పలు కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బొంతల కృష్ణ, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి మద్దెల లక్ష్మి, అసెంబ్లీ మీడియా కన్వీనర్ రామకృష్ణ, ఎస్సీ సెల్ నాయకులు నాగరాజు, తాపీ మేస్త్రీల యూనియన్ గౌరవాధ్యక్షుడు భోగ్యం వెంకటేశ్వర్లు, ముస్లిం మైనార్టీ నాయకులు కరీం బాషా పాల్గొన్నారు.

# శ్వేత ఐలమ్మ నియామకం హర్షణీయం



- ఏ పి, తెలంగాణా రజక విద్యా సేవా సంక్షేమ సంఘం రాష్ట్రాల అధ్యక్షుడు దేవలూటి శంకర్

అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 17): తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా చాకలి ఐలమ్మ వారసురాలైన శ్వేత ఐలమ్మను సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం హర్షనీయం అని రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షుడు దేవలూటి శంకర్ ఒక ప్రకటన లో తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం కోఠి మహిళా యూనివర్సిటీ కి తెలంగాణ తల్లి వీరనారి తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పేరు పెట్టడం చాలా సంతోషంగా ఉందని తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్ లో ఇంకా ఉన్నతమైన స్థానంలో శ్వేత ఐలమ్మ ఉండాలి అని ఆకాంక్షించారు.ఐలమ్మ 39వ వర్ధంతి ని పురస్కరించుకొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

# పర్యావరణాన్ని కాపాడేందుకు మొక్కలు నాటుదాం



అగ్ని న్యూస్,తర్లుపాడు (సెప్టెంబర్ 17): మండల కేంద్రమైన తర్లుపాడు హిందూ పాఠశాలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో ఎస్ఏంసి చైర్మన్ పఠాన్ ఫిరోజ్ ఖాన్ అధ్యక్షతన తర్లుపాడు హిందూ పాఠశాలలో ఏఓ వెంకటేశ్వర్లు, ఏపీయం పిచ్చయ్య లు మొక్కలను నాటారు. ఏఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పర్యావరణం కాపాడు కోవటం మనందరి బాధ్యత అని మొక్కలను నాటడం వలన మానవ మనుగడకు ప్రాణికోటి వాయువు అయిన ఆక్సీజన్ లభిస్తుందని, మొక్కలను పెంచడం ద్వారా వర్షాలు పడే అవకాశం ఎక్కువగా ఉంటుందని అందరు చెట్లను పెంచి ప్రకృతి ద్వారా లభించే ఆహ్లాదకరమైన వాతావరణం పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎన్ ఆర్ ఈ జి ఎస్ సిబ్బంది రఫీ,తిరపతయ్య, ఉపాధ్యాయులు కృష్ణవేణి, జ్యోతి, సిసి సాయి, తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారాన్ని గర్భవతులు బాలింతలు సద్వినియోగం చేసుకోవాలి




అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 17): ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో చాకలి వారి వీధి, ఆకుల వారి వీధి అంగన్వాడి కేంద్రాలలో సెక్టార్ సూపర్వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తలపెట్టిన స్వచ్ఛతహీ సేవ కార్యక్రమాన్ని పౌష్టికాహారమాస ఉత్సవాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐటీసీ ప్రథమ్ జిల్లా కోఆర్డినేటర్ సోమా వెంకట్రావు మాట్లాడుతూ మన ఇల్లు మన స్కూలు, మన పరిసరాలు మన గ్రామాన్ని ప్రతిరోజు కూడా పరిశుభ్రంగా ఉంచు కుంటూ పర్యావరణాన్ని కాపాడడం ద్వారా ఎలాంటి రోగాలు దరిచేరకుండా చూసు కోవలసిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడికి ఉందని తెలియజేశారు. స్వచ్ఛత హీ సేవ అవగాహన ర్యాలీ ని నిర్వహించి మానవహారాన్ని చేపట్టడం జరిగింది. సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో అందించే అన్ని రకాల పౌష్టికాహార పదార్థాలను ప్రతి ఒక్క గర్భవతి, బాలింతలు విధిగా అందుకుని వాటిని ఆయా తల్లులు మాత్రమే వినియోగించుకొని తద్వారా వారి యొక్క ఆరోగ్యాన్ని మెరుగు పరచు కోవడం ద్వారా వారి బిడ్డ యొక్క ఆరోగ్యాన్ని వారి యొక్క వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తాయని తెలియజేశారు. ప్రతిరోజు చిరుధాన్యాలు ఆకుకూరలు విధిగా ఆహారంగా తీసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐటీసీ ప్రథమ్ జిల్లా కోఆర్డినేటర్ సోమా వెంకట్రావు, సూపర్వైజర్ రమాదేవి అంగన్వాడి కార్యకర్తలు ఝాన్సీ రాణి, చెంచులక్ష్మి, ఆయాలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# 19 నుంచి ఎస్ జి ఎఫ్ ఐ పోటీలు



అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 17): ఈనెల 19, 20 వ తేదీ లలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్ జి ఎఫ్ ఐ మండల కోఆర్డినేటర్ పి.బాబురావు తెలిపారు. బాల బాలికలకు అండర్ 14 అండర్ 17 విభాగాలలో 19 వ తేదీన జడ్ పి హెచ్ ఎస్ గజ్జలకొండలో అథ్లెటిక్స్ ,చెస్ , యోగ విభాగాలలో, 20 వ తేదీ కబడ్డీ, కో కో,వాలీబాల్, బ్యాడ్మింటన్, విభాగాల లో జరుగుతాయని తెలిపారు. ఈ ఆటల పోటీలన్నీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గజ్జలకొండ లో జరుగుతాయని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డ రామాంజనేయ రెడ్డి తెలిపారు. క్రీడా పోటీల్లో పాల్గొనే విద్యార్థులు వారి యొక్క డేటాఫ్ బర్త్ సర్టిఫికేట్, ప్రధానోపాధ్యాయులచే అటాచ్ చేసిన తగు ఫామ్స్ తీసుకొని రావాలని తెలిపారు. మండలం లోని వ్యాయామ ఉపాధ్యాయు లందరూ 19వ తేదీ ఉదయం 8 గంటలకు వారి యొక్క పిల్లలను తీసుకొని క్రీడాపోటీల్లో పాల్గొనాలని కోరారు. మరిన్ని వివరాలకు పి బాబురావు ఎస్ ఏ పి ఈ, ఏ వెంకటస్వామి ఎస్ ఎ (పి ఈ) 9032113057,9640667707 లను సంప్రదించాలని కోరారు.

# ఘనంగా స్వచ్ఛతహి సేవ కార్యక్రమం




అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (సెప్టెంబర్17): యర్రగొండపాలెం పట్టణంలో స్వచ్ఛతహీ సేవ -2024 కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో డి ఎల్ డి ఓ సాయికుమార్, నాయకులు, కార్మికులు, ఎన్ సి సి విద్యార్థులు మానవహారంగా ఏర్పడి ప్రజలతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అధికారులు, నాయకులు స్వచ్ఛత శ్రమదానం చేశారు. కార్యక్రమంలో ఎస్సై చౌడయ్య, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి,యం ఈ ఓ 1 ఆంజనేయులు, సర్పంచ్ అరుణాబాయి, టీడీపీ పట్టణ అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి (మ్యాక్స్), మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్, వేగినాటి శ్రీను, తోట మహేష్ నాయుడు, కొత్తమాసు సుబ్రహ్మణ్యం, గోళ్ళ సుబ్బారావు, ఒంగోలు ఆదిరెడ్డి, మూడో వార్డు మెంబర్ చేదూరి కిషోర్, నక్క రాములు, ఆతుకూరి కిష్టయ్య, తెలుగు యువత నాయకులు వలి, చంటి, ఆదినారాయణ, ఎన్ సి సి సత్యనారాయణ, ఇతర కూటమి నాయకులు, సచివాలయం సిబ్బంది, అంగన్వాడీలు,అధికారులు,వార్డు మెంబర్లు,ఎన్ సి సి విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# తర్లుపాడు లో గృహప్రవేశ మహోత్సవాలు







అగ్ని న్యూస్,తర్లుపాడు (సెప్టెంబర్ 17): మండల కేంద్రమైన తర్లుపాడు లో ప్రధానమంత్రి అవాస్ యోజన, రాష్ట్ర గృహనిర్మాణ శాఖ ప్రవేశపెట్టిన గృహప్రవేశ మహోత్సవ కార్యక్రమంలో నూతన గృహాలను తహసీల్దార్ జయవర్ధన్, ఎంపీడీఓ నరసింహులు ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, సర్పంచ్ పల్లెపోగు వరాలు, టిడిపి నాయకులు కాళంగి శ్రీనివాసులు, ఈర్ల వెంకటయ్య, ఏపీయం పిచ్చయ్య, ఏపీఓ కొండయ్య, హౌసింగ్ ఎఈ నిర్మల్ బాబు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రవి, విఆర్ఓ భాస్కర్ రెడ్డి నూతన గృహాలను ప్రారంభించారు.

# గ్రామాల పరిశుభ్రతకు ప్రతీ ఒక్కరూ సహకరించాలి




## - ఎంపీడీవో తోట చందన

అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 17): గ్రామాల పరిశుభ్రతకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని ఎంపీడీవో తోట చందన తెలిపారు. మండలంలోని రాయవరం పంచాయతీలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు.గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతామని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఎంపిడిఒ తోట చందన, మార్కాపురం డివిఎల్‌పిఒ వై భాగ్యవతి, సర్పంచ్ కె.భాగ్యమ్మ, మాజి ఏఎంసీ చైర్మన్ కాకర్ల శ్రీను, ఈవోపీఆర్డి రామ్మోహనరెడ్డి, ఎపిఒ జీవరత్నం, ఎపిఎం రమేష్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయం లో విశ్వకర్మ జయంతి

అగ్ని న్యూస్,కొనకనమిట్ల (సెప్టెంబర్ 17): కొనకనమిట్ల తహసిల్దార్ కార్యాలయంలో విశ్వకర్మ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొనకనమిట్ల తహసిల్దార్ ఆవుల సురేష్, జూనియర్ సహాయకులు వసంత, సీనియర్ నాయకులు బండారు శ్రీనివాస్, వి ఆర్ ఓలు రమేష్, దిలీప్, నాగరాజు, జానయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.కార్మికులు, విశ్వకర్మ జయంతి నిర్వహించుకోవాలని అధికారులు సూచించారు.



ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## రాయవరం లే ఔట్ లో గృహ ప్రవేశాలు



అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్17): ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని రాయవరం లే అవుట్‌లో గృహ ప్రవేశ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఎంపిడిఓ టి.చందన, డిఇ పవన్ కుమార్, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు




అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (సెప్టెంబర్ 17):బడుగు బలహీన వర్గాల ముద్దుబిడ్డ ,నిరంతర శ్రమజీవి ,కర్మయోగి, విశ్వజననేత,విశ్వ ప్రేమికుడు , అమ్మ భరత మాత సేవలో వినమ్ర సేవకుడు,విదేశాలతో మైత్రి ఫలితంగా విశ్వం మొత్తం భారతావని కీర్తి ప్రతిష్టలను విస్తరింపచేసిన ఏకైక నాయకుడు భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ 74 వ పుట్టినరోజు సందర్భంగా ఎర్రగొండపాలెం పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం దగ్గర ఎర్రగొండపాలెం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ ఎనుముల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఎర్రగొండపాలెం బిజెపి మండల అధ్యక్షులు మాదాల సూర్యనారాయణ ఆధ్వర్యంలో భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి మండల బిజెపి నాయకులు అందరూ పాలాభిషేకం చేసి అనంతరం ప్రజలకు మిఠాయిలు పంచడం జరిగింది. అనంతరం పట్టణంలోని శివాలయంలో నరేంద్ర మోడీ పేరు మీద అర్చన చేయించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ భారతదేశ ప్రధాని అయిన తర్వాత అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి అట్టడుగు వర్గాల జీవితాలలో వెలుగులు నింపారని,దేశ రక్షణకు అహర్నిశలు కృషి చేస్తున్నారని, మోడీ భారతదేశ ప్రధాని కావడం మనకు ఎంతో గర్వకారణంగా ఉందని రాబోయే రోజులలో నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి మరింత అభివృద్ధి చెందుతుందని,బిజెపి జెండా మోసిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కె. పిచ్చయ్య, ఎర్రగొండపాలెం నియోజకవర్గ కో కన్వీనర్ బండెల నరసయ్య , మండల అధ్యక్షులు మాదాల సూర్య నారాయణ, బిజెపి సీనియర్ నాయకులు ఆతుకూరి రామయ్య, ప్రతాపరెడ్డి ,బాదరయ్య గౌడ్,జిల్లా కార్యదర్శి అశోక్ కుమార్,చేతి వృత్తుల స్టేట్ మెంబర్ నాగాచారి,బిజెపి నాయకులు పోసాని శ్రీరాములు,నక్క వెంకటేశ్వర్లు మొదలగువారు పాల్గొన్నారు.



## ఆదర్శ ఉపాధ్యాయులకు అరుదైన గౌరవం

### - మొక్కలు నాటిన ఉత్తమ ఉపాధ్యాయులు

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (సెప్టెంబర్ 17): మండలం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యన్ సి సి ఉపాధ్యాయులు గా విధులు నిర్వహిస్తున్న కాకర్ల సత్యనారాయణ కు, అయ్యంబొట్లపల్లి లో ఎస్ జి టి గా పనిచేస్తున్న మందా భాస్కర్ కు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఉపాధ్యాయ దినోత్సవం నాడు అవార్డు పొందటం మన మండలానికి గర్వకారణమని, వారి సేవలు అందరికీ ఆదర్శనీయమని యంఇఓ ఆంజనేయులు కొనియాడారు. హెచ్ యం రమాదేవి అధ్యక్షతన జరిగిన జి హెచ్ ఎస్ వై పాలెం నందు స్వచ్ఛ భారత్ సమావేశానికి ముఖ్య అతిథిగా యం ఈ ఓ లు హాజరై మాట్లాడుతు వీరు ఇరువురు విధి నిర్వహణలో ఎప్పటికప్పుడు నూతన ఒరవడులతో విద్యార్థులకు మార్గదర్శకమై ఎన్నో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. యన్ సి సి లో ఎంతోమంది విద్యార్థులను రాష్ట్రస్థాయి ర్యాంకులను, ట్రిపుల్ ఐటి సీట్లు సాధించటంలో ప్రత్యేక శిక్షణ ద్వారా మారుమూల పశ్చిమ ప్రకాశం విద్యార్థులకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఘనత సత్యనారాయణదన్నారు. అలాగే పాఠశాలలో పచ్చదనం ఫరిడవిల్లడానికి ప్రధాన కారణం కాకర్ల నే అని కొనియాడారు. కర్తవ్యదీక్షతో పనిచేసే మందా భాస్కర్,ఆర్ పి గా, యం ఆర్ పి గానూ నిరంతరం విద్యార్థుల ఉన్నతి కోసం పరితపించి ఉన్నత మార్గాలకు బాటలు వేయటం , అనాథ పిల్లలకు అన్న, వస్త్ర, దానాలతో ఆదుకునే భాస్కర్ అందరికీ ఆదర్శనీయమన్నారు. యం ఈ ఓ మల్లు నాయక్ మాట్లాడుతు సమయపాలన , కర్తవ్య దీక్ష వీరిని చూసి అందరూ పాటించాలని పిలుపు నిచ్చారు.మన పాఠశాల ఉపాధ్యాయులు జిల్లా స్థాయి అవార్డు పొందటం ఎంతో హర్షణీయమని, ఇంకా భవిష్యత్తులో రాష్ట్ర,జాతీయ ఉన్నత అవార్డులు పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు.పాఠశాల హెచ్ యం రమాదేవి మాట్లాడుతూ విద్యార్థులను తమ స్వంత పిల్లలుగా భావించే ఉపాధ్యాయులు ఉండటం ఒక అదృష్టమని, సత్యనారాయణ, భాస్కర్ జిల్లా అవార్డు పొందటం చాలా ఆనందంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు, ఉపాధ్యాయులు , శ్రేయోభిలాషులు వారి సేవలు కొనియాడుతూ వారు మరింత ఉన్నత శిఖరాలు ఆధిరోహించాలని కోరారు.సన్మాన గ్రహీతలు సత్యనారాయణ, భాస్కర్ లు మాట్లాడుతూ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సహచర ఉపాధ్యాయుల సహకారం మరువలేనిదని, ఎన్ని సమస్యలెదురైనా వెనుకడుగు వేయకుంటే మంచి విజయాలు సాధించవచ్చన్నారు.ఈ అవార్డు మరింత భాధ్యత పెంచింది అన్నారు. ఈ కార్యక్రమంలో యంఇఓ లు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు , ఫారెస్ట్ ఆఫీసర్లు, ఫకృద్దీన్, దాసయ్య,సిఆర్పీ కోటేశ్వరరావు తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు. అనంతరం సత్యనారాయణను భాస్కర్ ను,యం ఈ ఓ లు ,హెచ్ యం, ఉపాధ్యాయులుతో పాటు ఎన్ సి సి విద్యార్థులు కూడా వారిని ఘనంగా సత్కరించి, నమస్కరించి అరుదైన సంఘటనను ఆవిష్కరించారు. చివరిగా ఇద్దరూ ఉత్తమ ఉపాధ్యాయులు మొక్కలు నాటి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు.




## దోర్నాల లో ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల (సెప్టెంబర్ 17): ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను మంగళవారం మండల కన్వీనర్ సురవరపు గండి వీరారెడ్డి, యర్రగొండపాలెం బిజెపి అసెంబ్లీ ఇన్చార్జి నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో దోర్నాల నటరాజు సెంటర్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొని స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు బ్రెడ్లు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ దేశానికి చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అంబటి అల్లు రెడ్డి, షేక్ కాశీం, కూటమి నాయకులు రావికింది సుబ్బ రత్నం, షేక్ మాబు, బొప్పుల సుబ్బారెడ్డి, షేక్ మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# ఘనంగా ఫ్రెండ్స్ యూత్ సర్కిల్ గణేష్ నిమజ్జన కార్యక్రమం



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (సెప్టెంబర్ 17): పట్టణంలోని ప్రధాన రహదారిలో ఫ్రెండ్స్ యూత్ సర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నిమజ్జన కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. గత 29 సంవత్సరాలుగా అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జన కార్యక్రమం ఫ్రెండ్స్ యూత్ సర్కిల్ వారు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మేల తాళాలు డీజేలతో పట్టణ పురవీధులలో వినాయకున్ని ఊరేగించారు. అనంతరం 11 రోజులుగా పలు కార్యక్రమాలు ఏర్పాటు చేసి నిర్వాహకులు వేలం పాటలు చేపట్టారు. ముఖ్యంగా గణేష్ చేతులలో ఉన్న లడ్డు నలంద విద్యాసంస్థల వారు లక్ష రూపాయలకు పాడారు.అలాగే పుస్తకాలు పెన్నులు కలశాలను వేలంపాట నిర్వహించగా భక్తులు పెద్ద ఎత్తున హాజరై పాటలు పాడారు. అనంతరం విగ్రహన్ని నిమజ్జనం కోసం శ్రీశైలం తరలించారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం సాధ్యం




అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 17): మండలం లోని కె.కొత్తపల్లి గ్రామ పంచాయతీలో మంగళవారం గ్రామ సర్పంచ్ మట్టం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ 2024 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మట్టం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మన పరిసరాలను మన గ్రామాన్ని ప్రతిరోజు పరిశుభ్రంగా ఉంచుకుంటూ పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. తద్వారా గ్రామంలో ఎలాంటి రోగాలు దరిచేరకుండా ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు , పంచాయతీ కార్యదర్శి ఓబుల్ రెడ్డి , వీఆర్ఏ బ్రహ్మయ్య , శానిటేషన్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ తోనే ఆరోగ్యం సాధ్యం




అగ్ని న్యూస్, పెద్దారవీడు (సెప్టెంబర్ 17): పర్యావరణాన్ని కాపాడడం ద్వారా ఎలాంటి రోగాలు దరిచేరకుండా చూసుకోవచ్చని ఈ బాధ్యత ప్రతి ఒక్క పౌరుడికి ఉందని ఐటీసీ ప్రథమ్ జిల్లా కోఆర్డినేటర్ సోమా వెంకట్రావు తెలియజేశారు. దోర్నాల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోనీ సుంకేసుల పరిధిలోని అంగన్వాడి కేంద్రాలలో సెక్టార్ సూపర్వైజర్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తలపెట్టిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని, పౌష్టికాహారమాస ఉత్సవాలను మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వెంకట్రావు హాజరై మాట్లాడుతూ మన ఇల్లు మన స్కూలు మన పరిసరాలు, మన గ్రామాన్ని ప్రతిరోజు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవలని తెలియజేస్తూ స్వచ్ఛత హి సేవ అవగాహన ర్యాలీని నిర్వహించి మానవహారాన్ని చేపట్టడం జరిగింది. సూపర్వైజర్ లక్ష్మిదేవి మాట్లాడుతూ అంగన్వాడీల ద్వారా అందించే అన్ని రకాల పౌష్టికాహార పదార్థాలను ప్రతి ఒక్క గర్భవతి, బాలింత తమ విధిగా అందుకుని వినియోగించుకోవాలని తెలిపారు. ప్రతిరోజు చిరుధాన్యాలు ఆకుకూరలు విధిగా ఆహారంగా తీసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎల్ యన్ డిస్టిక్ కోఆర్డినేటర్ సుబ్బారావు,అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దేశాన్ని పటిష్టం చేసిన ఘనత

# నరేంద్ర మోడీ దే




అగ్ని న్యూస్,కంభం (సెప్టెంబర్ 17):భారత దేశాన్ని పటిష్టం చేసిన ఘనత నరేంద్ర మోడీ దేనని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి తెలిపారు. మంగళవారం కంభం పట్టణంలోని చౌక్ సెంటర్ లో బిజెపి నాయకులు ఏర్పాటు చేసిన నరేంద్ర మోది జన్మదిన వేడుకల్లో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి బిజెపి నాయకులకు టిడిపి జనసేన నాయకులకు తినిపించారు. అనంతరం కంభం పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి నాయకులు, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# బ్రహ్మం గారి దేవస్థానం నందు విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవం



అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల (సెప్టెంబర్ 17): మండల కేంద్రంలోని కర్నూలు వెళ్లే రహదారిలో గల బ్రహ్మంగారి దేవస్థానం నందు అంగరంగ వైభవంగా శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవం వేద పండితుల వేద మంత్రాలు ఉచ్చరణతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ క్రమంలో వేద పండితులు పెద్ద దోర్నాలలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవాన్ని క్రమ పద్ధతిలో నిర్వహించారు. అనంతరం భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవానికి దోర్నాల మండల పరిసర ప్రాంత ప్రజలు విరివిగా పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. పూజా కార్యక్రమములో ముత్తలూరి ఉమామహేశ్వర చారి దంపతులు, రంగోజీ నాగాచారి దంపతులు, కమిటీ సభ్యులు, ముత్తలూరి, శివశంకరాచారి ,గురిజెపల్లి శ్రీనివాసాచారి, శీలవంతుల బ్రహ్మం,బొద్దోజు నాగేశ్వరాచారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ నులి పురుగుల నివారణా దినోత్సవం




అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల (సెప్టెంబర్ 17): స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఎన్ఎం నాగలక్ష్మి హాజరై మాట్లాడుతూ నులిపురుగుల నివారణకు పలు సూచనలు, సలహాలు విద్యార్థులతో పాటుగా కళాశాల సిబ్బందికి తెలియజేశారు. ప్రతిరోజు సక్రమంగా చేతులు శుభ్రం చేసుకోవాలని, చేతుల పరిశుభ్రత పద్ధతుల గురించి విద్యార్థిని, విద్యార్థులకు తెలిపారు. తదుపరి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ . సావిత్రి చేత విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ వేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కే. విజయబాబు, డాక్టర్. ఎన్. శ్రీనివాసాచార్యులు ,ఎస్ కే. అక్రమ్, అతిథి అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# జడల పిచ్చయ్య మఠంలో ఘనంగా విశ్వకర్మ జయంతి



అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 17): పట్టణంలో జడల పిచ్చయ్య మఠం నందు శ్రీశ్రీశ్రీ గాయత్రీ దేవి సమేత విశ్వకర్మ జయంతిని ఘనంగా పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు నిర్వహించారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా పట్టణంలోని విశ్వబ్రాహ్మణ సోదరులు అంతా ఘనంగా స్వామివారికి విశేషమైన అలంకారాలు పూజ, భజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఉదయం పూజల అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయంత్రం ఐదు గంటలకు మంగళ వాయిద్యాలు నడుమ కనక తప్పెట్ల తో ఖడ్గాల నడుమ స్వామివారి ఊరేగింపు మాడవీధుల్లో కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ, మండలం లోని విశ్వబ్రాహ్మణ సోదరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. కమిటీ అధ్యక్షులు ఆలుర్తి పోతులూరయ్య, ఉపాధ్యక్షుడు తోపాటి బాల వెంకటేశ్వర్లు, పత్తిపాటి భద్రయ్య, ప్రధాన కార్యదర్శి కొసన రత్నాకర్, అలుగుపల్లి బాలేశ్వరయ్య, రాచర్ల అశోక్ లు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో మోడీ జన్మదిన వేడుకలు



అగ్ని న్యూస్,గిద్దలూరు (సెప్టెంబర్ 17):భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినం సంధర్భంగా గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు సెంటర్ లో భారీ కేక్ కట్టింగ్ చేసి అట్టహసంగా జన్మదిన వేడుక చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి విచ్చేసి కేక్ కటింగ్ చేయడం జరిగింది. మరో ముఖ్య అతిథిగా జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి నరాల శ్రీనివాస రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమము లో జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ,జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ,రాష్ట్ర కిసాన్ మోర్చ కార్య వర్గ సభ్యులు పిడతల రమేష్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్పురీ శ్రీనివాసులు, జిల్లా ఒబిసి ప్రధాన కార్యదర్శి బాదుల్లా, రమేష్, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పురపు నాగేశ్వర రావు, సీనియర్ నాయకులు శివపురం రవి, కేతిగుంట్ల సుబ్బా రాయుడు, ఎన్డీఏ కూటమి బీజేపీ,టీడీపీ జన సేన నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.



## అల్లినగరం జడ్ పి పాఠశాలలో స్వచ్ఛతహి సేవా కార్యక్రమం



అగ్ని న్యూస్,కొమరోలు (సెప్టెంబర్17):మండలంలోని అల్లినగరం మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా పాఠశాలలో స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంధర్భంగా గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి పరిశుభ్రత పై నినాదాలు చేశారు.ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి మాట్లాడుతూ మహాత్మా గాంధీ కేవలం రాజకీయ స్వాతంత్రం నే కాకుండా స్వచ్ఛమైన భారతదేశము, అభివృద్ధిని కూడా ఆకాంక్షించారని దీనిని స్ఫూర్తిగా తీసుకొని స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ ను సాధించి తద్వారా స్వచ్ఛభారత్ ను సాధించే లక్ష్యంతో అందరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా పాటించాలని ప్రతి విద్యార్థి, ప్రతి వ్యక్తి పరిసరాల పరిశుభ్రత కోసం వారానికి రెండు గంటలు సంవత్సరానికి 100 గంటలు శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ ను సాధించే సంకల్పానికి కట్టుబడి ఉండాలని ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి తెలిపారు.

## పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో

# స్వచ్ఛతహి కార్యక్రమం



అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల (సెప్టెంబర్ 17): మండల కేంద్రమైన దోర్నాలలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఎంపీడీవో నాసర్ రెడ్డి మంగళవారం అధ్యక్షతన స్వచ్ఛతహి కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులచే నటరాజ్ సెంటర్లో ర్యాలీ నిర్వహించి స్వచ్ఛతహి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నాసర్ రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛతహి కార్యక్రమంలో పరిసరాలను శుభ్రం చేసుకోవాలని ఇంటి చుట్టుపక్కల చెత్తచెదారం మురుగునీరు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సొంటి వెంకటనారాయణ రెడ్డి, పంచాయతి కార్యదర్శి మోహన్ రావు, కూటమినాయకులు బట్టు సుధాకర్ రెడ్డి, రావికింది సుబ్బ రత్నం, కొప్పుల సుబ్బారెడ్డి, చంటి, కల్లే రవిచంద్ర, గాలి తాతి రెడ్డి,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)